ఎరుపెక్కిన బెజవాడ

- ప్రజారక్షణ భేరి సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- కిక్కిరిసిన నగర వీధులు
- వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనపై పూల వర్షం
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ఎర్ర దండు కదలిరావడంతో బెజవాడ ఎరుపెక్కింది. అరుణ పతాక రెపరెపలతో కొత్తశోభనంతరించుకుంది. 'అసమానతలు లేని అభివృద్ధి కోసం ..' సిపిఎం ఇచ్చిన పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ప్రజానీకం భారీగా తరలివచ్చింది. ఎర్రదొర్లాలు... ఎర్రవీరులు.. ఎర్రజెండాలతో నగర వీధులు బుధవారం కిక్కిరిసిపోయాయి. ఫుడ్ జంక్షన్ నుండి ప్రారంభమైన మహాప్రదర్శనలో వేలాదిమంది కదం తొక్కారు. ప్రభుత్వాల వివక్షను నిరసిస్తూ అభివృద్ధి కోసం నినదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసించారు. మహా ప్రదర్శనలో భాగంగా సాగిన రెడ్‌డ్రస్ వాలంటీర్ల కవాతు, ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు, విచిత్ర వేషాలు నగర ప్రజలను ఆకట్టుకున్నాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు వాటిని ఆసక్తిగా వీలకింపడం కనిపించింది. పలు చోట్ల ప్రదర్శనలో పాల్గొంటున్నవారిపై నగరప్రజానీకం పూలవర్షం కురిపించింది. బీఆర్‌టిఎస్ రోడ్డులోని ఫుడ్ జంక్షన్ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మాతేనేని బసవపున్నయ్య స్టేడియంకు మహా ప్రదర్శన చేరడానికి సుమారు గంటన్నర సమయం పట్టింది. మహాప్రదర్శన స్టేడియంకు చేరేటప్పటికే సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజానీకం స్టేడియం బయట రోడ్లపైనే నిలబడాల్సివచ్చింది. వక్తలందరి ప్రసంగాలను ప్రజానీకం శ్రద్ధగా ఆలకించడం, కరతాళధ్వనులతో హర్షామోదాలు తెలియచేయడం విశేషం.

మహాప్రదర్శనలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి, రాఘులు, శ్రీనివాసరావు తదితర నాయకులు

ఎర్రబెలూన్ల ఎగరవేతతో...

బుధవారం ఉదయం 11.15 గంటలకు బీఆర్‌టిఎస్ రోడ్ ఫుడ్ జంక్షన్ వద్ద ప్రదర్శన ప్రారంభమైంది. ర్యాలీ ప్రారంభ సూచికగా వాహనంపై నుంచి నేతలు ఎర్ర బెలూన్లను ఎగురవేశారు. ఆ వెంటనే ప్రదర్శన అగ్రభాగాన ఎర్రజెండాలతో నిలిచిన 20 మంది రెడ్‌డ్రస్ యువతీ,యువకులు రెండువరసల్లో ముందుకు కదిలారు. ఆ తరువాత మహాప్రదర్శన భారీ బ్యానర్‌తో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రదర్శనలో నడిచారు. వీరి వెనుక సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు పి.మధు ఓపెన్ టాప్ వాహనంపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు.అనంతరం ఎర్రదండు కదం ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రెడ్ డ్రెస్ వలంటీర్లు 30 మంది చొప్పున ఒక గ్రూపుగా కవాతు నిర్వహించారు. ఆ గ్రూపు నాయకుడు ఎర్ర జెండాను చేత పట్టుకుని గ్రూపు ముందు భాగాన నడిచారు. నాయకుని అనుసరిస్తూ ఎర్ర జెండా, ఖాకీ పాంట్లో, బోటీతో పురుష వలంటీర్లు, ఎరుపు, తెలుపు పంజాబీ డ్రస్‌లు, ఎర్ర చీరలు, ఖాకీ బోటీలతో మహిళ వలంటీర్లు ప్రదర్శనలో ముందు భాగంలో నిలిచారు. వేలాదిమంది రెడ్‌డ్రస్ వాలంటీర్లు ఆత్మగల క్రమశిక్షణగా నిర్వహించిన ఈ కవాతు నగర ప్రజానీకాన్ని ఆకట్టుకుంది. వివిధ జిల్లాల నుండి వచ్చిన కళాకారులు స్థానిక సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రదర్శనలు చేస్తూ కదిలారు. కోలాటాలు, నృత్యాలు, విచిత్రవేషాలు, తప్పెటగుళ్ళతో కళాకారులు కదం తొక్కారు. వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన ప్రజానీకం మహా ప్రదర్శనలో భాగస్వాములయ్యారు. వీరిలో కూడా ముందు వరసలో మహిళలు నిలిచారు. తమతమ జిల్లాల బ్యానర్లతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఫుడ్ జంక్షన్, భగత్‌సింగ్ రోడ్డు, సత్యనారాయణపురం, గవర్నమెంట్ ప్రెస్, బుడమేరు వంతెన, సింగ్‌నగర్ ఫ్లైఓవర్, డాబా కొట్లు సెంటర్ మీదుగా సాగిన మహాప్రదర్శన మధ్యాహ్నం ఒంటిగంటకు సభా వేదిక ఏర్పాటు చేసిన సింగ్‌నగర్‌లోని మాతేనేని బసవపున్నయ్య స్టేడియంకు చేరింది. ప్రజలు ఇళ్లలో నుంచి వెలువడుతు వచ్చి భారీ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. భవంతులు, అపార్టుమెంట్లపైకి ఎక్కి ప్రదర్శనను చూశారు. పెన్నగర్లు, ఆటో వర్కర్లు, తాపీ, మూరా వర్కర్లు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో కళారూపాలు

ర్యాలీ సాగుతుండగానే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మహిళలు, విజయవాడ కళానగర్‌కు చెందిన చిన్నారులు కోలాటం ప్రదర్శించారు. అలూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన కళాకారులు కొమ్ము కేయ డ్యాన్స్, కృష్ణా జిల్లా గన్నవరం నుండి తీన్‌మార్ బృందం, ఉయ్యూరు డప్పు కళాకారులు, శ్రీకాకుళం జిల్లా పలాస కళాకారులు తప్పెటగుళ్ళు ప్రదర్శనలు ఇచ్చారు. అనంతవురం జిల్లా కుందుర్తి మండలం కళాకారులు గురువయ్య వేషాలతో అలరించారు. ఆవిసేతి, నిరుద్యోగం, కార్పొరేట్, మతోన్మాద భూతాలా చేతిలో బందీ అయిన భరతమాతను సూచిస్తూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన చిన్నారులు, కొమ్ముబూర ప్రదర్శన ఇస్తూ ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ప్రాంత కళాకారులు, చిలకజోస్యం కళారూపాన్ని ప్రదర్శిస్తూ కృష్ణా జిల్లా కళాకారులు ర్యాలీలో ముందుకు సాగారు.

మంగళవారం రాత్రికే ..

సిపిఎం పిలుపుతో వివిధ జిల్లాల నుంచి రైళ్ళు, ఆర్‌టిసి బస్సుల్లో ప్రజానీకం విజయవాడకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజానీకం మంగళవారం రాత్రికే విజయవాడకు చేరుకున్నారు. విశాఖపట్నం ఉక్కునగరానికి చెందిన పార్టీ కమిటీ ఆధ్వర్యంలో విశాఖ నుంచి విజయవాడకు 150 బైక్‌లతో ర్యాలీగా ప్రదర్శన వద్దకు చేరుకున్నారు.

బోధనా సామగ్రిని సిద్ధం చేసుకోవాలి

- ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ కమిషనరు సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు ముందుగానే ఉపాధ్యాయులు బోధన సామగ్రిని సిద్ధం చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. విజయవాడలో బుధవారం సైన్స్, గణితం, ఉపాధ్యాయులకు మ్యాప్స్ అండ్ సైన్స్ సిమ్యులేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు గణితం సైన్స్ పట్ల ఆసక్తి చూపేలా ఉపాధ్యాయులు బోధన ఉండాలన్నారు. సమగ్రశిక్ష ఎస్‌పిడి బి శ్రీనివాసరావు పిడీయా కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం, రాష్ట్ర విద్యా లక్ష్యాలకు అనుగుణంగా టీచర్లకు అనేక శిక్షణలు ఇస్తున్నామని, నాటిగ్నిటిసి పాఠశాలల్లో అమలు చేస్తే భావితరాలకు బాటలు వేసిన వారవుతామని అన్నారు. ఐఐటి మద్రాస్ ప్రవర్తక్ ప్రతినిధి నాగరాజన్ మాట్లాడుతూ.. సైన్స్, గణితం ఉపాధ్యాయులకు సిమ్యులేషన్ కార్యక్రమాన్ని దేశంలోనే ప్రథమంగా రాష్ట్రంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అకడమిక్ మానిటరింగ్ జాయింట్ డైరెక్టర్లు బి విజయభాస్కర్, పాఠ్యాంశ నిపుణులు, విద్య శక్తి-కల్పిసేషన్ కన్సీరుల శివ సుబ్రహ్మణియన్, ఐఐటి మద్రాస్ ప్రవర్తక్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పొట్టపాటి ఆదిశేషయ్య (56)కు రెండు ఎకరాల సొంత పొలం ఉంది. మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని ఈ ఖరీఫ్‌లో కంది, పత్తి పంటలను సాగు చేశారు. ఇందుకోసం దాదాపు రూ.మూడు లక్షలు అప్పులు చేశారు. తీవ్ర వర్షాభావంతో పంటలు దక్కలేదు.


ఆదిశేషయ్య (ఫైల్)

అప్పులు తీర్చి రాబోతే, రుణదాతల ఒత్తిడి తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆదిశేషయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడిపత్రి మండల కార్యదర్శి రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు.

బిసిల ద్రోహి సిఎం జగన్

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసిల ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రంలో 21 బిసి కులాలకు బొగోళిక పరిమితుల రద్దు చేయడమంటే వారి వెన్నుముక విరిచినట్లేనని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జీవనోపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళేవారి పరిస్థితులు ఏమిటని ప్రశ్నించారు. కులాలకు ఉన్న పరిమితులు రద్దు చేయడం వల్ల విద్య, వైద్యం, రాజకీయాలతో పాటు అన్ని విధాలా సమస్యలేనని ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు రిజర్వేషన్లు కోర్చోయే అవకాశం ఉందన్నారు. ఒక కులాన్ని ఒక ప్రాంతానికే పరిమితం చేసేందుకు సిఎం కుట్ర పన్నుతున్నారన్నారు.

జగన్ రాష్ట్రం విడిచి పారిపోతారు : బొండా ఉమా

టిడిపి అధికారంలోకి రాగానే జగన్ రాష్ట్రం విడిచి పారిపోతారు, చేసిన తప్పులకు కొందరు పోలీసు అధికారులు కోర్టు బోనులో నిలబడక తప్పదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.

మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పది నెలల క్రితం పెట్టిన తప్పుడు కేసులో ఇప్పుడు టిబికే రవిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.

గిరిజన యోధుడు బిర్సా ముండా

జెండా ఊపి అరకులోయలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

- అరకులోయలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభిస్తూ గవర్నర్

అరకులోయ, అనంతగిరి రూరల్ (అల్లూరి జిల్లా), గుమ్మలక్ష్మీపురం (పార్వతీపురం మన్యం జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని రమ్మలగడ్డ క్రీడా మైదానంలో జన జాతీయ గౌరవ దివసోత్సవ, వికసిత భారత్ సంకల్ప యాత్రను బుధవారం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. తొలుత గిరిజన స్వాతంత్ర యోధుడు బిర్సా ముండాకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, బ్రిటిష్ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా ఎదురొడ్డి బిర్సా ముండా పోరాడారని తెలిపారు. గిరిజన సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి జన జాతీయ గౌరవ దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా మనం స్మరించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల ప్రదర్శన కోసం ఏర్పాటు చేసిన మూడు వ్యాగనను జెండా ఊపి గవర్నర్ ప్రారంభించారు. ప్రధానమంత్రి ఉజ్జ్వల యోజన పథకం కింద గిరిజన మహిళలకు వంటగ్యాస్ స్టౌ, సిలిండర్లను పంపిణీ చేశారు. గిరిజనులకు భూ హక్కు పత్రాలను అందించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన సమరయోధుల ఫోటో ప్రదర్శనను పరిశీలించారు. ముందుగా గవర్నర్‌కు గిరిజన సంప్రదాయ ఫింసా నృత్యంతో ఘనంగా సాగ్గతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, అరకు, పాడేరు ఎమ్మెల్యలు చెట్టి పాల్గుణ, భాగ్యలక్ష్మి, ఫిషరీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ శివశ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు మురళి, పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో...

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఇంకా నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రత్యేక అధికారి కోబీత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో 'టిడ్కో' టెన్షన్

టిడిపి ఎమ్మెల్యే నిమ్మల అరెస్టు

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి జిల్లా)

అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్ళు వెంటనే ఉచితంగా అందజేయాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు బుధవారం తలపెట్టిన వంటావార్పు కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పెంకెళ్ళపాడు టిడ్కో గృహల వద్ద ఆందోళనకు ఎమ్మెల్యే నిమ్మల పిలుపునిచ్చారు. దీంతో ఎమ్మెల్యే ఇంటిని బుధవారం తెల్లవారుజామునే పోలీసులు చుట్టుముట్టారు. టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వివాదానికి దిగడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త నెలకొంది.

గృహనిర్మాణం నుంచి ఎమ్మెల్యే రామానాయుడు తప్పించుకొని పూలవల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ పోలీసులు ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకుని పెనుగొండ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే బంధిత బయల్దేరిన మాజీ ఎమ్మెల్యే అంగర రామ్మోహనరావును పోలీసులు మార్గమధ్యలోనే అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

వైసిపి శ్రేణులను అడ్డుకున్న పోలీసులు

టిడ్కో ఇళ్ల వద్ద వంటావార్పు కార్యక్రమానికి టిడిపి పిలుపునివ్వడంతో దానికి పోటీగా టిడ్కో ఇళ్ల వద్దే సభ నిర్వహించేందుకు వైసిపి సన్నద్ధమైంది. ఆందోళనకు అనుమతి లేదంటూ వైసిపి శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో గోపీ సొమ్మసిల్లి పడిపోవడంతో ఆయనను చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. నరసాపురం డిఎస్‌పి మనోహరాచారి ఆధ్వర్యాన పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

FORM NO.14 {See Regulation 33(2)}
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER - I/III
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/439/2018 12-10-2023
Canara Bank (E-Syndicate Bank)
Versus
S Chinna Venkata Subbaiah And Another
To
(CD 1) S Chinna Venkata Subbaiah, S/o S. Chinna Ganganna R/o H. No. 5-114, Padakandla Village, Allagadda Mandal, Kurnool Dist-518543, A.P.
(CD 2) S Ramakrishnudu, S/o S.K. Ganganna, Prop. RK Rural Farmers Ware House, Ahobilam Bypass Road, Allagadda, Kurnool Dist-518543.
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Hyderabad (DRT-2) in OA/2700/2017 an amount of Rs 13,60,221.00 (Rupees Thirteen Lakhs Sixty Thousands Two Hundred Twenty One Only) along with pendentelite and future interest @ 10.25% Simple Interest Yearly w.e.f. 23.03.2018 till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 28/11/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 12/10/2023
Sd/- Recovery Officer
Debts Recovery Tribunal Hyderabad (DRT 2)

FORM NO.14 {See Regulation 33(2)}
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER - I/III
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/300/2018 08-11-2023
Canara Bank (e- SYNDICATE BANK)
Versus
KACHIREDDY MAHESHWAR REDDY and Others
To
(CD 1) Kachireddy Maheshwar Reddy, S/o K. Maddiletty Reddy, Resident at #Thogarchadu Village, Panyam Mandal, Kurnool District - 518502.
(CD 2) KACHIREDDY RAM SUBBAMMA, W/o K. Maddiletty Reddy, Resident at #Thogarchadu Village, Panyam Mandal, Kurnool District - 518502.
(CD 3) Kachireddy Mahendra Reddy, S/o K. Maddiletty Reddy, Resident at #Thogarchadu Village, Panyam Mandal, Kurnool District - 518502.
(CD 4) Kachireddy Jaya Lakshmamma, D/o DK. Maddiletty Reddy, Resident at #Thogarchadu Village, Panyam Mandal, Kurnool District - 518502.
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Hyderabad (DRT-2) in OA/3273/2017 an amount of Rs 44,03,037.00 (Rupees Forty Four Lakhs Three Thousand Thirty Seven Only) along with pendentelite and future interest @14% w.e.f 28.02.2018 till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks anc Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 14/12/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 08/11/2023
Sd/- Recovery Officer
Debts Recovery Tribunal Hyderabad (DRT 2)

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
Roc .G3 /473/2023 తేది. 14.11.2023
CALA కార్యాలయం & జాయింట్ కలెక్టర్, CALA NH-71, తిరువరి
బహిరంగ ప్రకటన
జాతీయ రహదారి నిర్మాణం కోసం భూమి యజమానులు/ఆక్రమి ఉన్న వ్యక్తుల కోసం జాతీయ రహదారి 71 లో కోతేరుపల్లి-నాయుడుపేట సెక్షన్ యొక్క ఆరు లేనింగ్ నిర్మాణానికి భూమిని సేకరించనందుకు ఆర్డర్ ప్రకటన.
NH చట్టం, 1956 సెక్షన్ 3A కింద జారీ చేసిన 03.11.2022 తేదీన నోటిఫికేషన్‌లు భూమి యజమానులు / ఆక్రమి గల వ్యక్తులందరిపై దయచేసి అమలుచేయబడింది. 15.12.2022 తేదీన NH చట్టం, 1956 యొక్క సెక్షన్ 3D కింద జారీ చేయబడింది మరియు కింది వార్తాపత్రికలలో ప్రచురించబడింది.

క్ర. సంఖ్య	నోటిఫికేషన్	గ్రామాల పేర్లు	ప్రచురించబడిన వార్తా పత్రికల పేర్లు	వార్తా పత్రికల తేదీ
1	సెక్షన్-3ఎ	4	1. ప్రజాశక్తి (తెలుగు) 2. ది హిందు (ఇంగ్లీష్)	తేది. 06.11.2022
2	సెక్షన్-3డి	4	1. ప్రజాశక్తి (తెలుగు) 2. ది హిందు (ఇంగ్లీష్)	తేది. 22.12.2022

దిగువ వివరించిన విధంగా, NH యాక్ట్, 1956లోని సెక్షన్ 3G క్రింద నవరు భూమిని నంబంధించి అవార్డును దిగువ నంతకంరూపు ప్రకటించారని ఇందుమూలంగా తెలియజేయబడుతుంది.

క్ర. సంఖ్య	మండలం పేరు	గ్రామం పేరు	అవార్డు నెంబరు మరియు తేది
1	రేగిగుంట	కొత్తపాలెం	అవార్డు నం. 01/LA/NHAI/NH-71/ కొత్తపాలెం(గ్రా)/ రేగిగుంట (మండలం)/2023 తేదీ: 17.05.2023 CALA/JC, తిరువరి జిల్లా.
2		ఆర్.పుణ్యవరం	అవార్డు నం. 02/LA/NHAI/NH-71/ఆర్.పుణ్యవరం(గ్రా)/ రేగిగుంట (మండలం)/2023 తేదీ: 17.05.2023 CALA/JC, తిరువరి జిల్లా.
3	తొట్టంబేడు	పెద్దకన్నలి	అవార్డు నం. 01/LA/Busbays/NH-71/ పెద్దకన్నలి (గ్రా)తొట్టంబేడు (మండలం)/2023 తేదీ: 15.09.2023 CALA/JC, తిరువరి జిల్లా.

భూమిని సేకరించిన ఏతిన్ (MoRTH/NHAI) దగిన నంతకంరూపుగా నంబంధించిన బ్యాంకు ఖాతాలో పరిహారం మొత్తాన్ని జమచేసి ఉండడమైనది. NH చట్టం 1956లోని సెక్షన్ 3-E క్రింద అనునరమైన ప్రకారం నంబంధిత భూమి యజమానులు/ప్రయోజనం గల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడినవి.
తదనుగుణంగా, హాజు గల క్షయించారుయలు, వారి పరిహారం మొత్తాన్ని 60 రోజుల కాల వ్యవధి లోపల ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 05.00 మధ్య ఏదైనా పని రోజులలో దిగువ నంతకంరూపుగా భూ సేకరణ చేయబడిన భూమిని స్వాధీనపరచవలసినదిగా లేదా ఆదేశం చేయవలసినదిగా ఈ అదనపు బహిరంగ ప్రకటన ద్వారా నంబంధిత భూమి యజమానులు/ ప్రయోజనం గల వ్యక్తులు అందరికీ ఇందుమూలముగా తెలియజేయడమైనది. అట్లు చేయని యెడల, నరవు భూమిని 60 రోజుల కాలం పూర్తయిన తరువాత పోలీసు వారి సహకారంతో స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.
సం/- వి.కె. భాలాజీ, I.A.S.,
CALA- NH-71 & సంయుక్త కలెక్టర్, తిరువరి జిల్లా

HDFC BANK
We understand your world
రిజిస్టర్డ్ ఆఫీసు: సెం-దేవిప్రసాద్ బ్యాంక్ హౌస్, సంచాలక భాలజీ మార్గ్ రోడ్‌పై సిరిలోడ్రెస్సు, ముంబయి -400013 మరియు దీని యొక్క మరికొన్ని
ఆఫీసు: రిజిస్టర్ పార్టీలోయిలు చేసుకోవాలంటే: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, మొదటి అంతస్తు, ఇ-బ్లాక్ బిస్సీ క్యాంపస్, కంజుర్‌మార్గ్ (తట్టు), ముంబయి-400 042.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు కలిగిన వర్తు ఆకర్షణ పెర్గిన సమ్మాలరిలు కిస్తయినది
నంబంధించిన నమాచారం మరియు బహిరంగ ప్రకటన
దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఇ బ్యాంక్) యొక్క రుణగ్రహీతలు తెలియజేయునది ఏమనగా కార్పొరేట్ వర్తు తనఖాపెట్టి రుణ సౌకర్యం/సమ్మాలరిలేలు ఓవర్‌డ్రాఫ్ట్‌లు రూపంలో రుణ సౌకర్యం పొందిన సమ్మాలరిలను నంబంధించి దిగువ విధంగా చూచునది.
లోన్ అగ్రీమెంట్ ప్రకారం బాకీయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణాన్, దిగువ పేర్కొన్న రుణ ఖాతా మొత్తం చెల్లింపులో ఫిలింటో ఉన్నాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది. చివరగా దిగువ చూపబడిన తేదీలో వారి నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బాకీయి ఉన్న మొత్తాన్ని గోడౌన్లు తిరిగి చెల్లించని ఎడల నిర్ణీత గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకోరాయిన్నందుకు బ్యాంక్ వారు దక్షిణ ఎశారాధి నోటీసు జారీ చేయబడినా తనఖాపెట్టిన సమ్మాలరిలను స్వీకరించనున్నారు.
ఇందుమూలంగా తెలుపుకుయునది ఏమనగా బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించలేదో రుణగ్రహీతలు ఆశ్రయించి పథంచుకున్నారు కాబట్టి లోన్ అ(మెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సమ్మాలరిలను తమకు అప్పగించవలసిందిగా కోరుచూస్తున్నారు. సదరు రుణగ్రహీతలకు తెలుపుతుయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టిన సమ్మాలరిలు విలువ సొత్తే మార్కెట్ అనుగుణంగా తగ్గినట్లయితే ఒక స్వాధీనలేఖ జారీకా (1)వ నరవు సమ్మాలరిలను ఎలాంటివోరేసు ఖర్చుతుంగా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలుపుకున్నదని.
తనఖా పెట్టిన సమ్మాలరిలను విక్రయించుట కొత్తత కూడా బ్యాంకుకు రావాల్సిన బకాయి మొత్తం నరిపోక పోయినట్లయితే మళ్లా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంకుకు చెల్లించాల్సి ఉంటుంది.

| క్ర సం. | యు ఎల్ నెంబర్ | రుణగ్రహీత పేరు | 12 నవంబర్, 2023 నాటికి బకాయి మొత్తం | అప్